# విరివిగా ఓటరు నమోదు చేపట్టండి

## - పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యే సిద్ధారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



సమావేశానికి హాజరైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు

కదిరి, అక్టోబర్ 9, ప్రభాతవార్త : పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నేపథ్యంలో విరివిగా ఓటరు నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకు, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, ఎమ్మెల్యే సిద్ధారెడ్డిలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్థానిక దత్తా గార్డెన్స్ నందు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేసి వారి విజయానికి కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పట్టభద్రులు, ఉపాధ్యాయుల చేత ఓటు నమోదు చేయించాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి ఇస్మాయిల్, మున్సిపల్ చైర్మెన్ పరికి నజిమున్నిసా సాదిక్, వైస్ చైర్మెన్ రాజశేఖర్, కొమ్ము గంగాదేవిశంకర, ఎంపిపిలు తోట అమర్నాథ్‌రెడ్డి, రాము, మహమ్మద్‌రఫినాయక్, ఎస్టీసెల్ క్రిష్ణానాయక్ పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే



వాల్మీకి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి, అక్టోబర్ 9, ప్రభాతవార్త : కదిరి మున్సిపాలిటి పరిధిలోని కుటాగుళ్ళలో ఆదివారం వాల్మీకి జయంతి సందర్భంగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. రామాయణం అనే గొప్ప కావ్యాన్ని మానవజాతికి అందించి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రాజశేఖర్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, ప్రసాద్, నాగరాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోరోజు కొనసాగిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



కరపత్రాలు పంచుతూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బళ్లారి, అక్టోబర్09, ప్రభాతవార్త ; రాహుల్‌గాంధీ కాంగ్రెస్ జోడో యాత్ర ఈనెల 15వ తేదీన బళ్లారికి రానున్న నేపథ్యంలో నగరంలో ఆదివారం కూడా జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రజల చెంతకు వెళ్లి కరపత్రాలు పంచి రాహుల్ గాంధీ సభకు హాజరుకావాలని జోడో యాత్రకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తుండడం కనిపించింది. నగరంలోని 18వ వార్డులో కేపీసీసీ ప్రధాన కార్యదర్శి జె.ఎస్.ఆంజనేయులు నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్‌సమితి ఆధ్వర్యంలో పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, మహిళా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల్ని అభ్యర్థిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంలో 18వ వార్డు కార్పొరేటర్ ముళ్లంగి నందీశ్, మేయర్ రాజేశ్వరి, కంటోన్మెంట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వివేక్, నాయకులు బి.కె.కెరెకోడప్ప, జె.ఎర్రిస్వామి, రావూరు సునీల్, కట్టప్ప, కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పద్మ తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిలాదున్‌నబీ శాంతి ర్యాలిలో పాల్గొన్న ఎమ్మెల్యే



శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి టౌన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాదున్‌నబి పండుగ రోజున ఆదివారం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, వైసిపి మైనార్టీ నాయకులు తొట్లిపల్లి మైనుద్దీన్ ముస్లిం సోదరులతో శాంతి ర్యాలి నిర్వహించి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలపారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజున అల్లాదీవెనలతో ఆయన చూపిన సన్మార్గం, శాంతి బాటలో నడవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పరికి నజిమున్నిసాసాదిక్, వైసిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు మైనుద్దీన్, మత పెద్దలు నూరుల్‌రెహామాన్, షఫీ, కౌన్సిలర్ ఖాసీం, షబ్బీర్‌లు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీఎం జన సంకల్ప యాత్ర

### - బళ్లారి జిల్లాలో పర్యటన



ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై

బళ్లారి, అక్టోబర్09, ప్రభాతవార్త ; 2023 సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వపు విజయ వంతమైన సంక్షేమ కార్యక్రమాలు, సాధనలు ప్రజలకు తెలియజెప్పేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మై, మాజీ సీఎం యడియూరప్పతో కలిసి సోమవారం నుంచి 'జన సంకల్ప యాత్ర'ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజులపాటు విజయనగర, రాయచూరు, కొప్పళ, బళ్లారి జిల్లాల్లో పర్యటన చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం రాయచూరు జిల్లా గిల్లేసూగూరు సంకల్పయాత్రకు శ్రీకారం చుట్టే ముఖ్యమంత్రి రాత్రి హంపీ సమీపంలోని కమలాపురకు వచ్చి బస చేస్తారు. 12న హొస్పేటలోని జిల్లా స్టేడియంలో ఉదయం 11;30 గంటలకు 'జన సంకల్ప యాత్ర' బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు కొప్పళ జిల్లా కుష్టగిలో పాల్గొని రాత్రి తిరిగి కమలాపురకు చేరుకుంటారు. 13న ఉదయం 11;15 గంటలకు హూవినహడగళి, సాయంత్రం 3;15 గంటలకు బళ్లారి జిల్లా సిరుగుప్పలో జరిగే సంకల్పయాత్ర బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఒకవైపు జిల్లాలో కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర సందడి, మరొకవైపు బీజేపీ జనసంకల్ప యాత్ర హడావుడి వాతావరణం ప్రజలకు రాజకీయ జాతరలా దర్శనం కానుంది.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు



శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

కదిరి టౌన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ ఖాద్రీ నరసింహస్వామిని ఆదివారం వైఎస్సార్‌సిపి రాష్ట్ర మహిళా విభాగం ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతల సురేష్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అతిథి మర్యాదలతో ఖాద్రీశుని దర్శన భాగ్యం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించగా వేదపండితులు ఎమ్మెల్సీ దంపతుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ చైర్మెన్ గోపాలక్రిష్ణ, కౌన్సిలర్ మురళి, రంగారెడ్డి, షాను, బొబ్బిలిరవి పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాలు సంక్షేమ ఫలాలు - గడపగడపలో ఎమ్మెల్యే దుద్దుకుంట



సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 9, ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రజలకు సంక్షేమ ఫలాలు వారి ధరికి చేర్చిన ఘనత సిఎం జగన్‌మోమన్‌రెడ్డికే దక్కుంతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని సున్నంపల్లి పంచాయితీలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, వర్గం అన్న భేదబావం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి లబ్ధిదారునికి చేరిచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార క్రమంలో ఎంపిపి పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శ్రీధర్, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరి ఎంఈఓ సస్పెన్షన్

కదిరి టౌన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త : కదిరి మండల విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేస్తూ కడప ఆర్జేడి ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నెల 7న ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కదిరి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం, విక్రయ రికార్డుల నిర్వహణ, అవకతవకలు, ప్రైవేటు పాఠశాలల గుర్తింపు, రెన్యూవల్ దస్త్రాల సమర్పణలో జాప్యం, ఉపాధ్యాయ సెలవులు, ఇతర విషయాలు, సర్వీస్ రిజిష్టర్‌లలో నమోదు చేయకపోవడం, టూర్‌డైరీ, సందర్శన, నివేదికలు వంటి అంశాలను ఉన్నతాధికారులకు సమర్పించలేదని తెలిసింది. విధి నిర్వహణలో ఆలసత్వం, తదితర కారణాలతో ఎంఈఓను ఆర్జేడి కడప సస్పెండ్ చేయడం జరిగిందని సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

## కీచకుడు రాళ్లపల్లి ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలి



బాధతులను పరామర్శిస్తున్న దృశ్యం

.తనకల్లు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కీచకుడు ఇంతియాజ్‌ను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతుల సురేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం వారు ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంధ్యారాణి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పోతుల సునీత మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ కీచకుడు, రాళ్లపల్లి ఇంతియాజ్ దుర్మార్గుడి వేదింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న సుధారాణి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని కోరినట్లు తెలిపారు. ఇది వరకే మూడు రోజుల నుంచి శాసనసభ్యులు మానవతా దృక్పథంతో కుటుంబానికి కావాల్సిన సహాయ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంధ్యారాని అనే అమ్మాయి ఎర్రబెల్లి గ్రామంలో పుట్టి బాగా చదువుతూ యాక్టివ్‌గా ఉండేదన్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి మాట్లాడుతూ.. సంధ్యారాణి అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకున్న విషయం రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది మహిళల మనస్సును ఎంతో కలిసి వేస్తోందన్నారు. ఎమ్మెల్సీ చెప్పిన ప్రకారం నింధి తుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే పరిస్థితి లేదని కీచకునకు అడ్డుకట్ట వేస్తా మన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు స్థానిక సర్పంచు, ఎస్ఎండి ఇస్మాయిల్, మున్సిపల్ చైర్మన్ పరికి నజిమున్నీసా సాధిక్, ఎంపిటిసిలు, సర్పంచులు, తదతర స్థానిక వైకాపా నాయకులు, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## వెన్నపూస గెలుపుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి

### - ఎమ్మెల్యే దుద్దుకుంట, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దుద్దుకంట

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 9, ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస గోపాల్‌రెడ్డి గెలుపుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మమ్మాదాబాద్‌క్రాస్‌లోని చంద్రశేఖర్‌రెడ్డి ఇంటి వద్ద ఆదివారం వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డితో పాటు నియోజకవర్గంలోని ఎంపిపి, జడ్పిటిసి, కన్వీనర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు సాధారణ ఎన్నికలకు రెపరెండంగా తీసుకుని అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. 2019లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరిని పట్టభద్రుల ఓటరుగా నవంబర్ 7వ తేదీలోగా నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**యాడికి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. యాడికి నుండి చిక్కేపల్లికి మోటర్‌సైకిల్‌పై వెళుతుండగా మార్గమధ్యంలో అదుపుతప్పి కిందపడ్డాడు. ఇతర వాహన దారులు గమనించి చికిత్స నిమిత్తం యాడికి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కన్నులపండువగా శ్రీచింతల వేంకటరమణుని కల్యాణం



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తరుపున ఆలయ కమిటీ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు, తాడిపత్రి మార్కెట్‌యార్డుచైర్మెన్ ఎంఎ రంగారెడ్డిలు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవంలో భాగంగా ఉదయం శ్రీచింతల వేంకట రమణస్వామి, శ్రీదేవి, భూదేవిలకు అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మేళతా ళాలు, బాజాబజంత్రీలు, పండితుల వేద మంత్రాల నడుమ వేదపండితులు మురళీ స్వామి శాస్త్రోక్తంగా స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. కల్యాణోత్సవంలో 400 మందికి పైగా ఉభయ దారులు పాల్గొన్నారు. పాల్గొన్న వారికి అమ్మవారికి స్వామి వారి చిత్రపటం, శాలువ, రవిక, ప్రసాదాలను అందచేసి ఘనంగా సన్మానించారు. హాజరైన భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మద్యాల లత, సందేపాకుల రమాదేవి, మల్లెల నారాయణమ్మ, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పేద స్వర్ణకారులకు నిత్యవసరసరుకులు పంపిణీ



పేద స్వర్ణకారులకు సరుకులు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహమ్మద్‌ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆదివారం పట్టణంలోని మెయిన్ బజార్ లోని పట్టణ ముస్లిం స్వర్ణకార సంఘం అధ్యక్షులు జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో పేద స్వర్ణకారులకు నిత్యవసర సరుకులు అందచేశారు. ఇందులో భాగంగా 25 కిలోల బియ్యం ప్యాకెట్, 11 రకాల వంట సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షరాలు వ్యాపారస్తులు బోనాసి సుబ్రమణ్యం, బషీర్, శామీర్, తాడిపత్రి స్వర్ణకారులు సలీం, షబ్బీర్, తాజుద్దీన్, మెరుగు షబ్బీర్, ఖాజా, ఇలాఖత్, భాషాముదీన్, జాఫర్‌మోదీన్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1996 నుండి 2001 వరకు 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా నాటి గురువులు అయిన వెంకటరామిరెడ్డి, నరసింహులు, నటరాజు, రంగయ్య, నరసయ్య, కేశవరెడ్డి, లక్ష్మినారాయణ, ఉమ, అనసూయమ్మలను ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా విద్యార్థినీ, విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అదేవిధంగా పేద వారికి విద్య, వైద్యంకు సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆదిశంకరగౌడ్, రమేష్, ప్రతాప్, ఆదిశేషు, దాదాఖల ందర్, అనిత, ధనలక్ష్మి, తహిరున్నిస, ఆశ్రిఫున్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పత్తిపంటను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అకాలవర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, ప్రొద్దుతిరుగుడు పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంటలన్నీ పూత, కాయలు దెబ్బతిన్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను పంపించి నష్టపరిహారం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులురెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రామాంజియాదవ్, రైతులు సంతోష్‌రెడ్డి, గోపినాథ్, మల్లికార్జునరెడ్డి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకిమహర్షి జయంతి వేడుకలు



వాల్మీకి మహర్షి జయంతి వేడుకలనునిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మండలంలోని పుట్లూరు, రామలింగాయపల్లి గ్రామాల్లో వాల్మీకి సోదరులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకటేష్, రామాంజి, సూరి, కంబగిరి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి



మృతి చెందిన గేదెలు

పుట్లూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పిడుగుపాటుకు తిరుమలరెడ్డికి చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. దీంతో 1.50 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటి నుండి సబ్సిడీ పప్పుశనగ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

పుట్లూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వ రాయితీపై పంపిణీ చేస్తున్న పప్పుశనగ విత్తనాల కొరకు సోమవారం నుండి రైతు భరోసా కేంద్రాల్లో ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయాధికారిణి కాత్యాయిని తెలిపారు. పప్పుశనగ పూర్తి ధర క్వింటాలు 6456 రూపాయలు కాగా 1614 రూపాయలు (25 శాతం) సబ్సిడీ పోగా 4842 రూపాయలు రైతులు చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మానవ విలువలకు అర్థం చెప్పిన మహనీయుడు శ్రీవాల్మీకిమహర్షి - వైకాపా నాయకుడు జింకల వెంకటేష్



పూజల్లో పాల్గొన్న జింకల వెంకటేష్

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మానవ విలువలకు అర్థం చెప్పిన మహనీయుడు శ్రీవాల్మీకిమహర్షి అని వైకాపా నాయకుడు జింకల వెంకటేష్ పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లోని శ్రీరాముని దేవాలయం ప్రాంగణంలో ఆదివారం శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జింకల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జింకల వెంకటేష్ మాట్లాడుతూ సమాజానికి వావి వరుసలు నేర్పించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ప్రతి ఒక్కరు సంకల్పంతో ముందుకు వెళ్లాలని వాల్మీకి మహర్షి సూచించారన్నారు. పట్టుదల, సంకల్పం, సప్తర్షులు బోధించిన జ్ఞానము ఆయనను దుర్మార్గం నుండి సన్మార్గం వైపు నడిపించి వాల్మీకి మహర్షిగా మార్చిందన్నారు. సిపిఐ నాయకులు రంగయ్య, కావలి పెద్దయ్య, హనుమాన్ గ్రానైట్స్ వీరప్ప, మేస్త్రీ రంగయ్యల సమక్షంలో జరిగిన రామాయణ గ్రంథకర్త వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు వాల్మీకి కులబాంధవులు హాజరై విజయవంతం చేయడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలియచేశారు.

## 108లోనే సుఖప్రసవం



అంబులెన్స్‌లో డెలివరీ అయిన దృశ్యం

యల్లనూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన శివలక్ష్మి అనే గర్భవతి శనివారం 108లోనే ప్రసవించింది. వివరాలు ఇలా వున్నాయి. శివలక్ష్మి పురిటినొప్పులతో బాధపడు తుండడంతో ఆశావర్కర్ రమాదేవి 108కి ఫోన్ చేశారు. దీంతో 108 సిబ్బంది వెళ్లి గర్భవతిని తాడిపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలో తాడిపత్రి గేటు దగ్గరకు రాగానే ఆమెకు నొప్పులు రావడంతో ఇఎంటి మహేష్, పైలెట్ నాగార్జున సహకారంతో 108లో ప్రసవం చేశారు. ప్రసవం అయిన తరువాత తల్లి బిడ్డను ఆసుపత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ పరీక్షించి తల్లి బిడ్డ క్షేమమని తెలియచేశారు. దీంతో ఆమె కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ 108 సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో మిలాదున్నబి వేడుకలు





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గంధం ఊరేగిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

యాడికి మండలంలో ఆదివారం మిలాదున్నబి వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్‌ప్రవక్త జన్మదినం సందర్భంగా యాడికి జామియా మసీదు, కుంటకట్ట హాజీవలి దర్గా, రాయలచెరువు మసీదుల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఉదయం మక్కా మదీనాల రూపాలను వివిధ పూలతో అలంకరించి వాహనాల్లో ఊరేగించారు. ఆద్యంతం భక్తి ప్రవచనాలు పఠిస్తూ, ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం మసీదులో మహ్మద్‌ప్రవక్త యొక్క ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని, జీవిత చరిత్రను గురువులు ఉమర్‌రాజా వివరించారు. అలాగే ప్రత్యేక ప్రార్థన అనంతరం గంధం ఎక్కించారు. మిఠాయిలు పంచిపెట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక ఏర్పాట్ల నడుమ మహమ్మద్‌ప్రవక్త కేశాన్ని భక్తులు భక్తితో దర్శించుకున్నారు. పెద్దఎత్తున ముస్లింలు పాల్గొన్నారు. మిలాదున్నబి సందర్భంగా రాయలచెరువులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి పలు పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.

## దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన జె.సి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మిలాద్-ఉన్-నబీని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద వున్న సిద్దిబాష దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజం నిగ్గు తేలుస్తుందని తప్పు వుంటే ప్రభుత్వానికి సమాధానం చెబుతాను కానీ ఏ తప్పు చేయలేదని ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అయిందని తప్పు వుంటే ఎప్పుడో అరెస్ట్ చేసేవారన్నారు. కానీ వారు రాజకీయ ఉనికిని కాపాడుకుంటున్నారని ప్రజల మద్దతు వున్నంతవరకు నన్ను ఎవరూ ఏమి చేయలేరని దయచేసి తాడిపత్రి నియోజకవర్గం ప్రజలను ఇబ్బంది పెట్టరాదన్నారు. అలాగే మహోన్నత వ్యక్తుల విగ్రహాలకు అనుమతులు లేకుండా ఏర్పాటు చేయడం వారిని అవమానపర్చడమేనన్నారు. తాము విగ్రహాలకు అనుమతులు తెచ్చి వారి గౌరవాన్ని కాపాడుతామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్లు అబ్దుల్‌రహీం, సరస్వతి, మైనార్టీ నాయకులు అయూబ్, ఖాదర్, రజాక్, కో ఆప్షన్ సభ్యులు ముస్తాక్, కౌన్సిలర్లు షెక్షావలి, రేష్మాపర్విన్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకరి కమలమ్మ, రమాదేవి, మూతి వరలక్ష్మి, రాగే జ్యోతి, కో ఆప్షన్ బింగి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## యాడికి జామియా మసీదులో ఘర్షణ



ఘర్షణకు దిగిన వారిని చెదర గొటుతున్న ఎస్ఐ వెంకటేశ్వరులు

యాడికి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

యాడికి జామియా మసీదులో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. మసీదులో అజా ఇచ్చే విషయంలో తలెత్తిన వివాదం కాస్త వాదోపవాదాలతో మొదలై తారాస్థాయికి చేరుకుని ఒకరినొకరు కొట్టుకున్నారు. పెద్దలు మసీదులో వద్దని వారించినా ఎవరికి వారు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ ఘర్షణ పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటేశ్వరులు అక్కడికి చేరుకుని గుంపును చెదరగొట్టారు. వివరాలు ఇలా వున్నాయి. సాయంత్రం అసర్ ప్రార్థన సమయంలో ఇక్కడ వున్న మౌజన్ సెలవు పెట్టడంతో పాత మౌజన్ అజా ఇచ్చారు. అనంతరం గురువులయ్య దగ్గర అఖామత్ (అజా) మాత్రం ఇంకొకరు ఇచ్చారు. ఈ విషయంపై నేను వున్నాను కదా ఎందుకు ఇచ్చావు అని పాత మౌజన్ ప్రశ్నించాడు. దీంతో మొదలైన వివాదం ముదిరి పాకానపడింది. అసలే ముతవల్లి మార్పు వ్యవహారం ఇరువర్గాల నడుమ విభేదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన వివాదం మసీదులోనే నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఇరువర్గాలు కొట్టుకున్నారు. చొక్కాలు చిరిగాయి. కొందరికి రక్తగాయాలయ్యాయి. వివాదాన్ని మరింత పెద్దది కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు.

06ATP09.qxd:06ATP09.qxd 10/10/22 10:37 PM Page 1



## ఘనంగా వాల్మీకిజయంతి వేడుకలు



వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సవిత

పెనుకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బోయగేరిలో ఉన్న వాల్మీకి విగ్రహానికి, మిట్ట ఆంజినేయస్వామి దేవాలయం వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి, చెరువుగేరిలో ఉన్న వాల్మీకి విగ్రహాలకు వాల్మీకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత, తేదేపా శ్రీనుతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజి నేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, పెనుకొండ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, పెనుకొండ మాజీ సర్పంచులు అశ్వర్థనారాయణ, శ్రీనివాసులు, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మంగాపురం నారాయణ, మావటూరు గోపాల్, రవూఫ్, మాజీ ఎంపిటిసి రమణమ్మ, శ్రీధర్ స్వామి, బాబులాల్‌రెడ్డి, కౌన్సిలర్ గీత హనుమంతు, మణికంఠ, ఓబులేసు, బాబయ్య, రాము, బాబు ప్రశాంత్, సాయి, శ్రీకాంత్, మంజునాథ్, చెండరాయుడు, బాబు, మూర్తి, లక్ష్మీనారాయణ, బోయ కులస్తులు పాల్గొన్నారు.

**తేదేపా పార్టీ కార్యాలయంలో..** పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధి అల్లుడు శశిభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకిచిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచి పెట్టరు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, పాలడుగు చంద్రశేఖర్, చిన్న వెంకటరాముడు, కేశవయ్య, బొక్కసంపల్లి రామకృష్ణ, కన్నాస్వామి, రామలింగ, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయ గాయత్రి, చంద్రకాంతమ్మ, తోటగేరి శ్రీనివాసులు, గుట్టూరు నాగరాజు, అంజనప్ప, నాగప్ప, బాలకృష్ణ, వలి పీర్, బోయ అనిల్‌కుమార్, బాబుల్‌రెడ్డి, ఆదిశేషు, ఆది, శివశంకర్, నారాయణనాయక్, చంద్ర, రంగనాయకులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల్లో చేర్చాలని వినూత్న రీతిలో నిరసన



వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తున్న వాల్మీకి సోదరులు

పెనుకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

వాల్మీకి జయంతి రోజున పెనుకొండ పట్టణంలో వాల్మీకులు మూతికి నల్ల రిబ్బన్‌కట్టి వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా చేస్తోందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శ్రీనివాసులు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, వైకాపా పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, బోయ బాబు, తెలుగు యువత నాయకుడు బోయ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా వాల్మికి జయంతి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 09 ప్రభాతవార్త



వాల్మికి మహర్షికి పూజలు చేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా వాల్మికి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. పాల వెంకటాపురంలో వాల్మికి చిత్రఫటానికి పూల మాలలు వేసి భక్తిశ్రద్ధలతో వాల్మికి మహర్షికి పూజలు చేశరు.రామాయణ రచయిత వాల్మికి మహర్షికి మండలకేంద్రంలో ఘనంగా వాల్మికి జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు.

## గుప్త నిధుల కోసం ఇంటిని తవ్వించిన యజమాని

- 11 మందిపై కేసు నమోదు

రాయదుర్గం , అక్టోబర్ 9 ప్రభాతవార్త)

పట్టణంలోని తహశల్దార్ రోడ్డు ప్రాంతంలో నివాసముంటున్న చిగిరి హుస్సేన్ సాబ్ కుమారుడు చిగిరి నిస్సార్‌సాబ్ అనే వ్యక్తి తన ఇంటిలో గుప్త నిధుల ఉన్నాయని నేపంతో ఇంటిలో గుంతలు తవ్విస్తుండగా శబ్ధాలు విన్న చుట్టు పక్కల వాళ్ల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రాయదుర్గం పట్టణ సిఐ. శ్రీనివాసులు విచారించి ఇంటి యాజమానితోపాటు 11 మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు సిఐ .శ్రీనివాసులు వెల్లడించారు. నిస్సార్ సాబ్‌కు తన తండ్రి జీవించి ఉన్న కాలంలో ఇంటిలో గుప్త నిధులు ఉన్నాయని చెప్పడంతో ప్రస్తుతం గుప్త నిధులు వెలికి తీసేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఇందుకు రాయదుర్గం పట్టణంకు చెందిన రహిమాన్‌ను నిస్సార్ ఆశ్రయించినట్లు తెలిపారు. అనంతపురంకు చెందిన హనుమన్‌కు ఇరువురు కలిసి గుప్త నిధులు విషయం చెప్పడంతో కనేకల్ మండలం 43 ఉడేగోళం చెందిన ఆంత్రాలు వేసే బొమ్మలాట మాణిక్యం విషయం చేరువ చేశారు. గుప్త నిధులు తీయాలని ఉద్దేశ్యంతో కనేకల్ మండలంకు చెందిన బేల్దారులు వడ్డే వన్నూరుస్వామి, వడ్డే రవి, వడ్డే తిమ్మప్ప మంగల మారుతి , వడ్డే వీరాంజినేయులను కూలి పనులకు పిలిపించుకుని గుంతలు తీసారు. ఆ సమయంలో శబ్ధాలు రావటంతో చుట్టు పక్కల వాళ్ల పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. వీరుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ. శ్రీనివాసులు తెలిపారు.

## పప్పు సెశనగ విత్తన పంపిణీ

కణేకల్లు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని నల్లరేగడి భూములు కలిగిన 14 రైతు భరోసా కేంద్రాలలో రేపటి నుంచి 25 శాతం సబ్సిడితో సర్టిఫైడ్ సీడ్ పప్పు సెనగ (రకం జెడి-11) విత్తన నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుంది. కావున శనగ విత్తనం కావాల్సిన రైతులు ఆర్‌బికెలో రిజిస్ట్రేషన్ చేయించుకుని నాన్ సబ్సిడి డబ్బులు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. క్వింటాల్ పూర్తి ధర రూ.6456 కాగా సబ్సిడి క్వింటాల్‌కు 1614 రైతు చెల్లించాల్సిన మొత్తంకు 4842. ఒక సంచి 25 కిలోలు, రైతుకు ఉన్న విస్తీర్ణ ఆధారంగా విత్తన మోతాదు నిర్ణయించడం జరిగుగుతుందన్నారు. ఒక ఎకరాకు 1 బ్యాగు (25కెజిలు) 1-2 ఎకరాలకు 2 బ్యాగులు (50కెజిలు), 3-4 ఎకరాలకు 4 బ్యాగులు (100కెజిలు), 4-5 ఎకరాలకు 5 బ్యాగులు (125 కెజిలు), 5 ఎకరాలు ఆపైన పొలం ఉన్న వారికి ఐదు బ్యాగులు (125 కెజిలు) విత్తన నమోదు కార్యక్రమం రైతుల ఆధార్ అనుసంధానిత వేలిముద్రల ద్వారా విత్తన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అంబరాన్నంటిన గిరి ప్రదక్షిణోత్సవం

పుట్టపర్తి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

కలియుగ అవతారి భగవాన్ సత్యసాయి బాబా గిరి ప్రదక్షిణ ఉత్సవం అంబరాన్నంటిన సంబరంలా జరిగింది. ప్రతి పౌర్ణమికి భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తిలో గిరి ప్రదక్షిణోత్సవం ఆనవాయితీగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు అశేష భక్తజనం ఈ ఉత్సవంలో పాల్గొని బాబా కృపకు పాత్రులయ్యారు. సాయికుల్వంత్ సభా మందిరం గణేష్ వాకిట ముందర సాయంత్రం ఈ వేడుకలను ప్రారంభించారు. బాబా చిత్రపటాన్ని ప్రత్యేకంగా ఉంచి భక్తులు ముందుకు సాగారు. బాబాను కీర్తిస్తూ భక్తి గేయాలను ఆలపిస్తూ దేశ విదేశీ భక్తులు ఈ ప్రదక్షిణలో పాల్గొన్నారు. సత్యసాయి విద్యాగిరి, కలెక్టర్ కార్యాలయం, గోకులం, ఎనుములపల్లి గణేష్‌సర్కిల్, ప్రశాంతి పెట్రోల్ స్టేషన్, కమ్మవారిపల్లి చింతతోపు, పెద్దబజార్, శివాలయం వీధి, హనుమాన్ సర్కిల్, గోపురం గేటు మీదుగా ప్రశాంతి నిలయం పట్టణ వాకిట ముందు 7 కిలోమీటర్ల మేర ఈ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

రాయదుర్గం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని వివిధ రాజకీయ పార్టీలు ఆదివారం రాయదుర్గం నగరంలో అత్యంత ఘనంగా వేడుకగా వాల్మీకి జయంతిని ఆచరించి వాల్మీకి మహర్షికి ఘన నివాళులర్పించారు. రాయదుర్గం పురపాలక పాలన విభాగం వివిధ పార్టీల నాయకులు వాల్మీకి జయంతిని సంబ్రమంగా జరుపుకున్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వాల్మీకి సోదరులకు మేలు జరుగాలని ఆకాంక్షించారు. అత్యంత సుందరమైన రామాయణాన్ని వాల్మీకి మహర్షి రచించి ఆదర్శ జీవితంపై చాటి చెప్పారన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని నిరసనలు

రాయదుర్గంటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకులు

పట్టణంలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితా పునరుద్దరణపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో ఆదివారం సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన కార్యదర్శి ఎన్. టి సిద్దప్ప లతో కలిసి వారి స్వగృహం నుంచి చేపట్టిన బైక్ ర్యాలీ లక్ష్మీబజార్, కోటలో మారమ్మ దేవాలయం వద్ద వెలసిన వాల్మీకి కళ్యాణ మండపంకు చేరుకుంది. ఐదు మండలాల నుంచి తరలివచ్చిన వాల్మీకి సోదరులతో కలిసి వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా బండి కిష్టప్ప మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకుల ఓట్లతో పబ్బం గడుపుకుంటు న్నాయని ఎస్టీ పునరుద్దరణ సాధనే ధ్యేయంగా రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాయదుర్గం పురవీధుల్లో వాల్మీకుల కులస్తుల జన సంద్రంగా మారింది.

## మహర్షి జయంతి జనసంద్రం



మురడిలో మహర్షి వాల్మీకి విగ్రహంకు పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి సోదరులు

డి.హిరేహాళ్ అక్టోబరు 9 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జయంతిని డి.హిరేహాళ్ మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి సోదరులు వాల్మీకి విగ్రహాలకు పూజలు నిర్వహించి జయంతి జరుపుకున్నారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం మురడి, డి.హిరేహాళ్, మడేనహళ్ళి, ఓబుళాపురం, మల్లికేతి, కల్యం తదితర గ్రామాలకు చెందిన వాల్మీకి సోదరులు పూజలు అనంతరం ప్రభుత్వంకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు పాదయాత్రలో వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి ఆ ఊసెత్తకపోవడం వాల్మీకి సోదరులు ఇది నేరంగా బావించాలని అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకులను మోసం చేస్తున్నాయని ఎంపీటీసీ గంగాధర, టిడిపి వన్నూరుస్వామి తదితరులు విమర్శలు గుప్పించారు. అనంతరం రాయదుర్గం మండలంలోని పలు గ్రామాల నుంచి వాల్మీకి సోదరులు మోటారుసైకిళ్ళపై రాయదుర్గంకు తరలివెళ్ళి అక్కడ నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయసలహాదారులు రవిచంద్ర, కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, కొడాగల్ రుద్ర, రాయుడు, మండల పరిధిలోని దొడగట్ట రామాంజనేయులు, మాకాసి సిద్దప్ప, బీటీఆర్, తాయప్ప, తిప్పేస్వామి, వన్నూరుస్వామి, కల్యం తిపేస్వామి, చన్నవీర తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

బొమ్మనహాళ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఉద్దేహాల్, గోవింద వాడ, గోనేహాళ్, సింగేపల్లి, నేమకల్లు, దర్గాహొన్నూరు గ్రామాల్లో గల వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయా గ్రామాల వాల్మీకి సంఘాల అధ్యక్షులు తెలిపారు. మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప మాట్లాడుతూ.. అన్ని విధాలా వెనుకబడ్డ వాల్మీకి సోదరులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో చేర్పించి మా కుల అభివృద్ధికి సహకరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశ్వారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దేవన్న, సలహా దారులు హరెసముద్రం లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్, సర్పంచులు గాదిలింగ, శకుంతలమ్మ, క్రిష్ణ, ఎంపిటిసి శ్రీదేవి, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, రామకృష్ణ, యల్లప్ప, ఉద్దేహాల్ సంఘప్ప, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, వైకాపా సీని యర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బడిగె వన్నూరుస్వామి, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో మిలాద్ ఉన్ నబి

బొమ్మనహాళ్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ప్రవక్త ప్రవచనాలు వివరిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చంద్రగిరి, బొమ్మనహాల్, నేమకల్లు, ఏలంగి, ఉద్దేహాళ్, శ్రీదరఘట్ట, గోనేహాల్, గోవిందవాడ, దర్గాహొన్నూరు, తారకాపురం కల్లుహొళ్ల, గ్రామాలలో ముస్లిం సోదరులు ఈదుల్‌మిలాద్ ఉన్ నబి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల సమీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. (స అల్లై స) లోకానికి అందజేసిన ప్రత్యేక బహుమానమైన పవిత్రమైన ఖురాన్ గురించి ఆయా మసీదుల్లో హాజరత్‌లు పటించి వివరించారు. శాంతి సమాధానంతో లోకంలో ముస్లింలు జీవించాలని ప్రవక్త ఆదేశాలను అమలు చేయాలని, పవిత్ర ఖురాన్ బోధిస్తుందన్నారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయా గ్రామాలలో జెండాతోపాటు జులుఫ్ చేతపట్టుకుని ఊరేగింపు నిర్వహించినట్లు ఆయా గ్రామాల ముతవల్లిలు తెలిపారు.

## కేదార్‌నాథ్ సన్నిధిలో బోనగిరి ప్రసాద్, మిత్రబృందం

అనంతపురం రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ యూత్ ఇన్‌ఛార్జ్ వరప్రసాద్‌రెడ్డి తన మిత్రులతో కలిసి ఆదివారం కేదార్నాథ్‌ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబంతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని దేవున్ని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి మిత్రులు ప్రశాంత్ కుమార్, యశ్వంత్ కుమార్, సునీల్, జీవన్, రవీందర్, తేజ, ప్రసాద్ చేతన్, శ్రావణ్, మంజు, రమేష్ దర్శించుకున్న వారిలో ఉన్నారు.



కేదార్‌నాథ్ సన్నిధిలో బోనగిరి, ప్రసాద్, మిత్రబృందం

## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



రాష్ట్రమంత్రికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

గుంతకల్లు ని యోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని చెరువులకు నీరు సరఫరా చేయాలని హెచ్ఎల్‌సి కెనాల్ ఆధునీకరించాలని గుత్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, పామిడిలో అఫెరల్ పార్కును అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్‌రెడ్డి, కాశీరావు, కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా వాల్మీకి జయంతి

గుత్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కర్నూల్‌రోడ్డులో వున్న వాల్మీకి విగ్రహానికి, అదేవిధంగా లచ్చానుపల్లి, బసినేపల్లి గ్రామాల్లోని వాల్మీకి విగ్రహాలకు పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామాయణం పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. వాల్మీకి సంక్షేమ సంఘం నియోజకవర్గం కన్వీనర్ సూరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. ఆయా కార్యక్రమాల్లో వాల్మీకి సంఘం అధ్యక్షులు మనోహర్‌బాబు, కృష్ణయ్య, పిజెఆర్ ట్రస్ట్ సభ్యులు లక్ష్మీకాంతమ్మ, కరిడికొండ సూరి, రామాంజి, సుధాకర్‌నాయుడు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

గుత్తిలో ముస్లింలు ర్యాలీ చేస్తున్న దృశ్యం



గుత్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

గుత్తి, గుత్తిఆర్ఎస్ పట్టణాల్లో ఆదివారం మహమ్మద్‌ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మక్కా మదీనా నమూనాలతో పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. బందేనవాజ్ దర్గా నుండి గాంధీచౌక్, ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా కోటలోని అసర్ మసీదు వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు గావించి ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. వర్షం పడుతున్నప్పటికి ముస్లింలు అకుంటిత దీక్షతో ర్యాలీలో భాగస్వాములయ్యారు.

## గుత్తిలో ఉచిత నేత్రవైద్యశిబిరం

గుత్తి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



నేత్ర శిబిరాన్ని చైర్‌పర్సన్ ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలో ఆదివారం కెఎస్‌కె ట్యుటోరియల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ శిబిరాన్ని ప్రారంభిస్తూ ఔత్సాహికులు స్వచ్ఛంధంగా ప్రజల సౌకర్యార్థం కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు. కర్నూల్‌కు చెందిన అమీలియా వైద్య సంస్థ సిబ్బంది రోగులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీల్, కౌన్సిలర్ సులోచన, వైకాపా నేతలు షఫి, రంగస్వామి పాల్గొన్నారు.

## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు సేవా పురస్కారం

గుంతకల్లు టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



పురస్కారం అందుకుంటున్న దృశ్యం

పట్టణానికి చెందిన స్వచ్ఛంధ సేవాసంస్థ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు విశిష్ట సేవా పురస్కారం లభించింది. కర్నూల్ జిల్లా ఆదోని పట్టణంలో ఆదివారం జనసేవా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవా సంస్థలకు పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రముఖ హాస్యనటుడు గౌతంరాజు చేతుల మీదుగా ఆ సంస్థ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్, ప్రధాన కార్యదర్శి హనుమంతులు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం పకడ్బందీగా నిర్వహించండి

- జేసీ సీఈఓ, నియోజకవర్గ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కె.భాస్కర్‌రెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త



సిబ్బందికి సూచనలిస్తున్న కె.భాస్కర్‌రెడ్డి

ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానం పకడ్బందీగా, వేగవం తం చేయాలని జెడ్పీ సీఈఓ, నియోజకవర్గ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కె.భాస్కర్‌రెడ్డి సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఆధార్ అను సంధాన ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. పలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన ఆయన బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి కె.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ప్రచార , నమోదు నమోదు రోజుల్లో బీఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్ ఉన్నారు.

## రామకృష్ణారెడ్డి హత్య పిరికిపంద చర్య

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వైవిశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త



రామకృష్ణారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

వైసీపీ హిందూపురం నియోజకవర్గ మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణా రెడ్డి హత్య పిరికిపంద చర్యని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. దారుణ హత్యకు గురైన రామకృష్ణారెడ్డి భౌతిక కాయాన్ని ఆదివారం ఆయన పెనుగొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళురల్పించారు. అనంతరం వై.విశ్వేశ్వరరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి పార్టీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచారన్నారు. హిందూపురం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని అజాత శత్రువు లాంటి వ్యక్తిని హత్య చేయడం దుర్మార్గమైన చర్యని వాపోయారు. హత్యకు పాల్పడిన నిందితులు, సూత్ర దారులు ఎంతటి వారైనా చట్టం వదిలిపెట్టదని వారిని కఠినంగా శిక్షిస్తుందన్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శప్రాయం



వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహాకవి వాల్మీకి మహర్షి జీవితం, ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి క్యాంపు కార్యాలయంవద్ద, రాకెట్ల గ్రామంలో వైసీపీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీకు చెందిన వాల్మీకి నాయకులు, కార్యకర్తలతో కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించి రాకెట్లలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సి.ఓబులేసు, నాయకులు యం.బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, క్రిష్ణమూర్తి, పచ్చిరవి, కరూరు వెంకటేశులు, జోగి విజయ్, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా చేసుకొని సేవ చేయాలి

-నీటి ట్యాంకు ప్రారంభోత్సవంలో బిజీఎస్ జాతీయ గౌరవాధ్యక్షుడు ఎస్.కె.కేశవనాయక్

నీటి ట్యాంకును ప్రారంభిస్తున్న దృశ్యం



ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

గోర్ బంజారాల్లో ఎందరో ఆదర్శమూర్తులు, స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని తమకు చేతనైనంత మేర ప్రజలకు సేవ చేయాలని బంజారా సేవా సంఘం జాతీయ గౌరవాధ్యక్షుడు ఎస్.కె.కేశవనాయక్ పిలుపునిచ్చారు. వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామంలోని శ్రీ ధాకల్ భూక్యమహరాజ్ ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం బంజారా నేత వి.చిక్యానాయక్ జ్ఞాపకార్థం నిర్మించిన తాగునీటి ట్యాంకును ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయక్, డావో, కార్బారీలతోపాటు సంఘం ప్రతినిధులు దాసునాయక్, తులసీదాస్‌నాయక్, సోమిబాయి, రామక్కబాయి, బాలునాయక్, ధాక్యానాయక్, శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

-పాల్గొన్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి

-జెండా ఊరేగింపుకు భారీగా తరలివచ్చిన ముస్లీంలు

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహామ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలు ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆసార్ ముబారక్ కట్టవద్ద నుండి జెండా ఊరేగింపు ప్రారంభమై పట్టణ వీదుల గుండా కొనసాగింది. క్లాక్ టవర్ సర్కిల్‌లో జండా ఊరేగింపులో పాల్గొన్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి జండాకు పూలమాలవేసి సాంప్రదాయ తలపాగ ధరించి మత పెద్దల ఆశీర్వచనాలు పొంది కళాకారుల విన్యాసాలను తిలకించారు. కాగా వందలాదిమంది ముస్లీంలతో సాగిన జెండా ఊరేగింపులో టాటాఏస్ వాహనంలో ప్రత్యేకంగా తయారుచేసి ప్రదర్శనకుంచిన మక్కాలోని కాబా చుట్టూ ముస్లీంలు ప్రదక్షిణలు చేస్తున్న నమూనా, ఇతర మసీదుల నామూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక క్లాక్‌టవర్ సర్కిల్‌లో ముస్లీం కళాకారుల ప్రదర్శించిన ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగగా సాయంత్రం అసార్ మకాన్‌లో భద్రపరిచిన మహామ్మద్ ప్రవక్త తల వెంట్రుకను (ఆసార్‌ను) ప్రదర్శించగా దర్శించుకున్న వందలాది మంది ముస్లీంలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాధ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

జండా ఊరేగింపులో పాల్గొన్న వై.ప్రణయ్‌రెడ్డి





పట్టణంలో జరిగిన ముస్లీంల భారీ ర్యాలీ దృశ్యం

